క్లుప్తంగా

'క్వాలిటీ కియోస్కె'లో ఉద్యోగాలకు ఆదిత్య విద్యార్థులు ఎంపిక



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

టెక్కలి: టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఈసీఈ, సీఎస్ఈ, ఐటీ తదితర బ్రాంచిలకు చెందిన 33 మంది విద్యార్థులు ముంబైకు చెందిన క్వాలిటీ కియోస్కె టెక్నాలజీ సంస్థలో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో భాగంగా అన్ని రకాల పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఒక్కొక్కరికీ ఏడాదికి రూ.ఐదు లక్షలు వేతనం అందిస్తారన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన వారిని కళాశాల ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, హెచ్‌వోడీలు బి.రామారావు, యు.డి.ప్రసన్న, వై.రమేష్, ప్లేస్‌మెంట్ అధికారి ఎంవీఎస్ఎస్ కుమార్ అభినందించారు.

కార్యకర్తలే పార్టీకి వెన్నెముక



పార్టీ కార్యకర్తలతో పిరియా విజయ

ఇచ్ఛాపురం రూరల్: కార్యకర్తలు వెన్నెముక వంటివారని, అటువంటి వారిని పార్టీ ఎప్పుడూ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ అన్నారు. తేలుకుంచి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు మద్ది దుర్యోధనరెడ్డిని శనివారం ఆయన ఇంట్లో కలిసి యోగక్షేమాలపై ఆరా తీశారు. సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. అనంతరం ఉప సర్పంచ్ చల్లా మల్లేష్‌కు పితృవియోగం కావడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. మండల పార్టీ అధ్యక్షుడు పాతిర్ల రాజశేఖరరెడ్డి, బాలరాజు, మద్ది చంద్రయ్య, మేరుగు భగీరధ, చల్లా భాస్కర్, చల్లా బాలరాజు, చల్లా వినోద్, బుగత పురుషోత్తం ఉన్నారు.

10న సిద్ధం సభ

కోటబొమ్మాళి: టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, శ్రీకాకుళం పార్లమెంటరీ అభ్యర్థి పేరాడ తిలక్ సమక్షంలో ఈ నెల పదో తేదీన సంతబొమ్మాళిలో భారీ ర్యాలీ, సిద్ధం పేరిట బహిరంగ సభను నిర్వహిస్తున్నట్టు జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నెపు రామారావు, రోణంకి మల్లయ్య, భాదాన మురళీధర్, నూక సత్యరాజు తెలిపారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ర్యాలీ, సభ విజయవంతానికి కృషి చేయాలని కోరారు. నాయకులు బొడ్డు అప్పన్న, గురువెల్లి కేశవరావు, దుక్క రామకృష్ణ, మెండ తాత, హెచ్.గోవిందరావు, ఎస్.వినోద్, రెడ్డి లక్ష్మణ, బగాది దివాకర్, కాల్ల సంజీవరావు ఉన్నారు.

కంప్యూటర్ అందజేత

సంతబొమ్మాళి: నౌపడ జూనియర్ కళాశాలకు బిగ్‌హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ హైదరాబాద్, దేవి సిఫుడ్స్ సంయుక్తంగా కంప్యూటర్, పవర్ ప్రింటర్, స్కానర్‌ను సమకూర్చారు. రూ. 60 వేలు విలువ చేసే వీటిని నౌపడ ప్రాజెక్ట్ చైర్మన్ సి.వి.రాజా, డైరెక్టర్ జయకృష్ణారెడ్డి చేతులు మీదుగా కళాశాల ప్రిన్సిపాల్ భీమేశ్వరరావు, నారాయణరావులకు శనివారం అందజేశారు.

కేసుల్లో ఇరుక్కోకండి

టెక్కలి రూరల్: ఎన్నికల నేపథ్యంలో ఎవరూ తగాదాలకు దిగి కేసుల్లో ఇరుక్కోవద్దని టెక్కలి సీఐ పి.పైడయ్య అన్నారు. పాతనౌపడ, చాకిపల్లి గ్రామాల్లో శనివారం రాత్రి పర్యటించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రశాంతంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు మున్సిపాలిటీలో మంత్రి ఎన్నికల ప్రచారం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంత్రి సీదిరి అప్పలరాజు ఆదివారం ఎన్నికల ప్రచారం చేపట్టనున్నారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం నుంచి శనివారం ప్రకటన విడుదలైంది.ఉదయం 9 గంటలకు 23వవార్డు ప్రభుత్వ హైస్కూల్ ప్రాంతం నుంచి ప్రచారాన్ని ప్రారంభిస్తారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

టెక్కలి: టెక్కలి 11 కేవీ విద్యుత్ ఫీడర్ మరమ్మతుల చేపడుతున్న నేపథ్యంలో ఆదివారం సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ జి.శంకర్‌రావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక సబ్‌కలెక్టర్ ఏరియా, ఎన్టీఆర్ కాలనీ, శ్రీనివాసానగర్, వెంకటేశ్వర కాలనీ, రోటరీనగర్, తెంబూరు రోడ్ ప్రాంతాల్లో ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరా నిలిపివేస్తామని..వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

అభివృద్ధి ప్రదాతకు అండగా ఉందాం

ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని నాయకులు కోరారు. ఇచ్ఛాపురం, టెక్కలి, పలాస నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో నాయకులు శనివారం పర్యటించి ఎన్నికల ప్రచారం చేశారు. ఇచ్ఛాపురం నియోజకవర్గం నుంచి పిరియా విజయ, టెక్కలి అభ్యర్థిగా దువ్వాడ శ్రీనివాస్, పలాస నుంచి బరిలో ఉన్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థి పేరాడ తిలక్‌కను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి ప్రదాత జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలన్నారు.

● జోరుగా వైఎస్సార్‌సీపీ శ్రేణుల ప్రచారం

ఆడబిడ్డగా ఆదరించండి

ఇచ్ఛాపురం: ఎన్నికల్లో మీ ఇంటి ఆడబిడ్డగా తనను ఆశీర్వదించి ఆదరిస్తే అందరికీ అందుబాటులో ఉంటానని ఇచ్ఛాపురం నియోజకవర్గ అభ్యర్థి పిరియా విజయ అన్నారు. మున్సిపాలిటీ తొమ్మిదో వార్డులో ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని వివరించి ఓట్లను అభ్యర్థించారు. నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి రూపురేఖలు మార్చేందుకు తనకు అవకాశమివ్వాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, జేసీఎస్ అధ్యక్షుడు సాలిన ఢిల్లి, చాత్తాద శ్రీవైష్ణవ కార్పొరేషన్ డైరెక్టర్ రాంజీ, కౌన్సిలర్లు బచ్చు జగన్నాథం, సుగ్గు ప్రేమ్‌కుమార్, నీలాపు లక్ష్మి, యూత్ అధ్యక్షుడు పరపటి కోటిరెడ్డి, పార్టీ నాయకులు పిలక సంతు, చాట్ల తిరుపతి, దక్కత లోకనాథం, కాళ్ల సత్యం, నీలాపు ఢిల్లి, లోహిదాస్, గాంధీ, రవిబెహర, మదన్ ఉన్నారు.

సరిహద్దు గ్రామాల్లో..

మందస: మండలంలోని ఆంధ్రా–ఒడిశా సరిహద్దు గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి దల్లి జానకీరావురెడ్డి, బుడారిసింగి సర్పంచ్ సురేష్ కుమార్‌పాణిగ్రాహి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాతకోట, కురదాలు, కళింగదళ్, తదితర గ్రామాల్లో ఇంటింటికీ ప్రచారం చేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎంపీటీసీ సభ్యుడు సీర లోకనాథం, నాయకులు సవర అభిరాం, బృందావన్‌గౌడో ఉన్నారు.



మందస: పాతకోటలో ప్రచారం చేస్తున్న నాయకులు

ఫ్యాన్ ప్రభంజనం సృష్టించాలి

సంతబొమ్మాళి: ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని టెక్కలి అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మేఘవరం, మరువాడ పంచాయతీలో ఎన్నికల ప్రచారం చేశారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కెళ్లి జగన్నాయకులు, స్థానిక సర్పంచ్ పి.సునీతరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు ఎస్.రాజారావు, మండల పార్టీ అధ్యక్షుడు కోత సతీష్, నాయకులు నక్క భీమారావు, పి.రామకృష్ణ, గంట ఈశ్వరరావు, ఎం.నాగభూషణరావు, పి.శ్రీనివాసరెడ్డి, గొలుసు సవరయ్య, ఎస్.వెంకటేష్, ఎన్ని మన్మథరావు, జె.దశరధరరెడ్డి, అంగ అప్పారావు, టి.రమణారెడ్డి, శ్రీరంగం వీరాస్వామి, ఎస్.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం:: మహిళలతో మాట్లాడుతున్న పిరియా విజయ

జగన్‌కు మద్దతివ్వండి

కోటబొమ్మాళి: రానున్న కాలంలో ఇప్పటిలాగే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలని వైఎస్సార్‌సీపీ నాయకులు ఓటర్లను కోరారు. మండలంలోని కొత్తపేట పంచాయతీలో నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. మండల పార్టీ కన్వీనర్ నూక సత్యరాజు, కొత్తపేట సర్పంచ్ రాంపాత్రుని సావిత్రి, వైస్ ఎంపీపీ దుక్క రోజారాణి, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీధర్, మండల ప్రత్యేక ఆహ్వానితులు రోణంకి మల్లయ్య, ఎంపీటీసీ సభ్యులు బొడ్డు అప్పన్న, బొడ్డు చెంచులు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, నాయకులు రాంపాత్రుని శివారెడ్డి, బమ్మిడి గణపతి, పేడాడ వెంకటరావు, ఎస్.వినోద్, తలగాన గణపతిరావు, మెట్ట సింహాచలం, కాల్ల గణపతి, కవిటి రామరాజు, కాల్ల గణపతిరావు, ఎస్.నారాయణరావు, ముక్క నారాయణరావు ఉన్నారు.

మున్సిపాలిటీని అభివృద్ధి చేసిన మంత్రి సీదిరి

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీని అన్నివిధాలా అభివృద్ధి చేసింది మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజేనని మున్సిపల్ వైస్ చైర్మన్ బోర కృష్ణారావు అన్నారు. 15వ వార్డులో ఎన్నికల ప్రచారం చేసి మే 13న జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా అప్పలరాజు, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. సీహెచ్‌సీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, యువజన విభాగం అధ్యక్షుడు పోతనపల్లి హరిప్రసాద్, మాజీ కౌన్సిలర్ రోణంకి శాంతికుమారి, నాయకులు బల్ల రేవతి, రవికుమార్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆదరించండి

నందిగాం: రానున్న ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్‌సీపీని ఆదరించాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి అన్నారు. కవిటి అగ్రహారంలో నాయకులతో కలిసి ప్రచారం చేశారు. పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాం, స్థానిక సర్పంచ్ బొమ్మాళి వరలక్ష్మి, నాయకులు గున్నయ్య, చిన్ని జోగారావు ఉన్నారు.



కోటబొమ్మాళి: కొత్తపేటలో ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు



కాశీబుగ్గ: 15వ వార్డులో ప్రచారం చేస్తున్న నాయకులు



నందిగాం: కవిటిఅగ్రహారంలో ప్రచారం చేస్తున్న దృశ్యం



సంతబొమ్మాళి: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న దువ్వాడ శ్రీనివాస్

వలంటీర్ల రాజీనామా

కోటబొమ్మాళి: టీడీపీ నాయకుల తీరును నిరసిస్తూ వలంటీర్లు రాజీనామా చేస్తున్నారు. శ్రీజగన్నాథపురం సచివాలయం పరిధిలో 13 మంది, చీపుర్లపాడు సచివాలయం పరిధిలో 12 మంది వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. చంద్రబాబు, టీడీపీ నాయకులు తమపై చేస్తున్న కక్షసాధింపు కారణంగానే రాజీనామా చేసినట్లు వలంటీర్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందజేయడంలో స్వచ్ఛందంగా సేవచేశామని, కరోణా సమయంలో ప్రాణాలకు తెగించి సేవలందించామన్నారు. మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో తమ సత్తాచూపించి వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామన్నారు.

టెక్కలి: పాతనౌపడ గ్రామ సచివాలయం పరిధి పాతనౌపడ, పెద్దరోకళ్లపల్లి పంచాయతీకి చెందిన 15 మంది గ్రామ వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. సీఎం వైఎస్ జగన్ మరోసారి ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా తామంతా తమ బాధ్యతలకు రాజీనామాలు చేసినట్లు వారు వెల్లడించారు. టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్‌ను గెలిపించడమే లక్ష్యంగా ఐదేళ్ల కాలంలో అందజేసిన సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తామని చెప్పారు.

ఇచ్ఛాపురం రూరల్: మండలానికి చెందిన 17 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. అరకబద్ర, బిర్లంగి, కేశుపురం, మండపల్లి, లొద్దపుట్టి గ్రామ సచివాలయాలకు చెందిన వీరంతా తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో వై.వి.రాజేంద్రప్రసాద్‌కు అందజేశారు. వైఎస్సార్‌సీపీ తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొంటామన్నారు.



కోటబొమ్మాళి: శ్రీజగన్నాథపురంలో రాజీనామా పత్రాలతో..

వజ్రపుకొత్తూరు రూరల్: కంబాలరాయుడుపేట గ్రామ సచివాలయంలో పరిధిలో సేవలు అందిస్తున్న ఐదుగురు వలంటీర్లు రాజీనామా చేశారు. పంచాయతీ కార్యదర్శికి రాజీనామా పత్రాలను అందజేశారు.

టెక్కలి: టెక్కలి మండలం పోలవరం గ్రామ సచివాలయం నుంచి 10 మంది గ్రామ వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. ఈ ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ని మరో సారి ముఖ్యమంత్రి చేయడానికి తమ వంతు సాయంగా రాజీనామాలు చేసి ఎన్నికల ప్రచారాలు చేస్తామని పేర్కొన్నారు. అలాగే టెక్కలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ విజయం కోసం సైనికుల్లా పనిచేస్తామని వెల్లడించారు.


ఓటు హక్కు వినియోగంపై అవగాహన



రథజనబొడ్డపాడులో ర్యాలీ చేస్తున్న దృశ్యం

నందిగాం: ప్రజాస్వామ్యంలో ఓటే బలమైన ఆయుధమని.. అలాంటి ఓటును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఏపీఎం జాంభవతి కోరారు. నర్సిపురం, రథజనబొడ్డపాడులో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ర్యాలీ చేశారు. సీహెచ్ లీలావతి, బి.హరిప్రియ, నీలవేణి, తిరుమలాదేవి, రజిని ఉన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చర్యలు



మాట్లాడుతున్న ఎంపీడీవో రాజేంద్రప్రసాద్

ఇచ్ఛాపురం రూరల్: వేసవి నేపథ్యంలో గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుందామని ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్ అన్నారు. ఎంపీపీ బోర పుష్ప అధ్యక్షతన మండలాభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 15వ ఆర్థిక సంఘ నిధులు పుష్కలంగా ఉన్న నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించి మరమ్మతులకు గురైన మంచినీటి బోర్లను బాగుచేయించాలని, అవసరమైన చోట్ల కొత్త బోర్లు వేసేందుకు ప్రతిపాదనలు చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందున సమావేశాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు ప్రకటించారు. జెడ్పీటీసీ సభ్యురాలు యు.నారాయణమ్మ, మండల స్థాయి అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

కంచిలి: మండపల్లి గ్రామంలో సీతయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమం ఎదుట సోంపేట–కవిటి రోడ్డు మార్గంలో చలివేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ప్రయాణికుల సౌకర్యార్థం దీన్ని ఏర్పాటు చేసినట్టు నిర్వాహకుడు గుజ్జ రమేష్ తెలిపారు.

ఇఫ్తార్ విందులో మంత్రి సీదిరి

కాశీబుగ్గ: కాశీబుగ్గ జాతీయ రహదారి పక్కన ఉన్న పురాతన జామియా మసీదులో రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు నమాజ్ కార్యక్రమంలో శనివారం పాల్గొన్నారు. తొలుత ముస్లిం పెద్దలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో నాయకులతో కలిసి పాల్గొని విందును ఆరగించారు.



ఇఫ్తార్ విందులో మంత్రి అప్పలరాజు తదితరులు

విజయమే లక్ష్యంగా పనిచేద్దాం

ఇచ్ఛాపురం:

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులంతా విజయమే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు పిలుపునిచ్చారు. పట్టణంలోని పార్టీ కార్యాలయం ఆవరణలో మండల పరిధిలోని కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ ముఖ్యనేతలతో ప్రత్యేక సమావేశాన్ని శనివారం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ మాట్లాడుతూ.. పార్టీ ముఖ్యనేతలంతా కార్యకర్తల వలే పనిచేసి ప్రతి ఇంటికీ వెళ్లి గడిచిన ఐదేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించాలన్నారు. పార్టీ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ, నియోజకవర్గ పరిశీలకులు చింతాడ రవికుమార్, మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా, సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర, జేసీఎస్ నియోజకవర్గ కన్వీనర్ చిట్టిబాబు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గృహసారథులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామారావు, మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్

ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు ఘనస్వాగతం

నందిగాం: వైఎస్సార్‌సీపీ పలాస అసెంబ్లీ అభ్యర్థి మంత్రి సీదిరి అప్పలరాజు, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌కు నందిగాం మండల పరిధిలో నాయకులు ఘన స్వాగతం పలికారు. శనివారం మంత్రి అప్పలరాజు వజ్రపుకొత్తూరు మండలంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. దీనిలో భాగంగా నందిగాం మండల పరిధిలోని కవిటిఅగ్రహారం మీదుగా వెళ్లేటప్పుడు స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు స్థానిక బస్టాండ్ వద్దకు చేరుకొని అప్పలరాజు, తిలక్‌లకు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల్లో ఇద్దరూ ఘన విజయం సాధించాలని కోరుకుంటూ హారతులు ఇచ్చారు. ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాం, చిన్ని జోగారావు, బొమ్మాళి గున్నయ్య ఉన్నారు.



అప్పలరాజు, తిలక్‌లకు స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు

వైఎస్సార్‌సీపీలో పలువురు చేరిక



మందస: నారాయణపురంలో పార్టీలో చేరిన వారితో మంత్రి సీదిరి అప్పలరాజు

మందస: వైఎస్సార్‌సీపీలోకి చేరికలు జోరుగా జరుగుతున్నాయి. నారాయణపురం పంచాయతీకి చెందిన కర్రి ఎర్రయ్య, నారాయణరావు, అప్పలస్వామి, మడియా కుమారస్వామి, సుబ్బయ్య, తోట తులసీరావు, ఆదన్న షశంకర్, కూనె వీరన్న, తోట రామ్మూర్తి తదితర 15 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో శనివారం చేరాయి. మంత్రి సీదిరి అప్పలరాజు సమక్షంలో వీరంతా పెద్దకేశుపురం పార్టీ మండల యువజన అధ్యక్షుడు మడియా రామకృష్ణ ఆధ్వర్యంలో చేరారు. వీరికి మంత్రి అప్పలరాజు కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీ విజయానికి కృషి చేస్తామని వీరంతా చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ వైఎస్సార్‌హెచ్‌యూ బోర్డు మెంబరు బత్తిని లక్ష్మణ్ ఉద్దానం క్లస్టర్ ఇన్‌చార్జి దున్న హరికృష్ణ ఉన్నారు.



సంతబొమ్మాళి: టెంకూరు, మరువాడ గ్రామాలకు చెందిన టీడీపీ కార్యకర్తలకు కండువా వేసి ఆహ్వానిస్తున్న దువ్వాడ శ్రీనివాస్

సంతబొమ్మాళి: మండలంలోని పలు గ్రామాలకు చెందిన టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో శనివారం చేరారు. ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో టెంకూరు గ్రామానికి చెందిన డొంకాన రాజారావు, రాజు, గరికిపాటి ధనరాజు, గుడ్డుమీదపేటకు చెందిన సురాడ బాలకష్ణ, కృష్ణ తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరారు. జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు కెళ్లి జగన్నాయకులు ఉన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల లెక్క తేల్చండి

కవిటి: కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాల ఆదేశాల మేరకు సార్వత్రిక ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోనున్న వారి లెక్క తేల్చాలని తహసీల్దార్ ఎం.లక్ష్మి బీఎల్‌వోలను ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో 70 పోలింగ్ కేంద్రాలకు చెందిన బీఎల్‌వోలతో శనివారం సమావేశం నిర్వహించా మాట్లాడారు. 85 ఏళ్లు పైబడిన వయోవృద్ధులు, ఎన్నికల విధులకు నియమించబడిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు, 17 అత్యవసర సర్వీసులలో పనిచేస్తున్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ విధానంలో ఓటింగ్‌లో పాల్గొనే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిందని తహసీల్దార్ చెప్పారు. ఈ మేరకు మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో డోర్ టు డోర్ సర్వే చేసి ఆయా సచివాలయాల్లో అర్హులైన పోస్టల్ బ్యాలెట్ ఓటర్లను గుర్తించాల్సిన ప్రక్రియ సత్వరమే పూర్తిచేయాలన్నారు. ఈ విషయంలో అవకవతవకలకు తావులేకుండా ఎన్నికలసంఘం మార్గదర్శకాలకు లోబడి జాబితాను సిద్ధంచేయాలన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ ఎం.లక్ష్మి

కూటమి కుట్రలను నమ్మవద్దు



టెక్కలి: ప్రచారంలో దువ్వాడ శ్రీనివాస్



టెక్కలి: పెద్దరోకళ్లపల్లి పంచాయతీలో ప్రచారం చేస్తున్న నాయకులు

టెక్కలి: స్వార్థం కోసం కూటమిగా మారిన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకుల మాటలను నమ్మి మోసపోవద్దని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ సూచించారు. టెక్కలి రోటరీనగర్, కొప్పలఅప్పన్ననగర్‌లో విస్తృతంగా ఎన్నికల ప్రచారాలను నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు కె.అజయ్, పట్టణ అధ్యక్షుడు టి.కిరణ్, సర్పంచ్ జి.సుజాత, పీఏసీఎస్ చైర్‌పర్సన్ ఎస్.సత్యం, జేసీఎస్ ఇన్‌చార్జి మోహన్, వైస్ ఎంపీపీ ఎం.కిశోర్, ఎంపీటీసీ సభ్యులు హేమలత, శ్రీధర్‌రెడ్డి, నాయకులు ధవళ కృష్ణ, దివ్వల పోలయ్య, అనంతయ్య, పి.చంటి, బి.తులసీరావు, వి.అశోక్, టి.ఆదినారాయణరెడ్డి, డి.శ్రీను, ఎస్.ఉగాదిరావు, డి.గోపి, ఆర్.కృష్ణారావు, బి.గోపాల్, బి.రాకేష్, పి.మోహన్, మురళీరెడ్డి, జీవన్, బి.రాజు, లక్ష్మీనారాయణ, గౌడ శ్రీనివాస్, రాజేష్ తో పాటు వర్తక సంఘం అధ్యక్షుడు వి.గోవిందరాజు ఉన్నారు.

గ్రామాల్లో విస్తృత ప్రచారం

టెక్కలి: పెద్దరోకళ్లపల్లి పంచాయతీ పరిధి సీతారాంపల్లి, రామనగరం, బంజీరుపేట, రెయ్యిపేట గ్రామాల్లో పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు కె.అజయ్, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, వైస్ ఎంపీపీలు పి.రమేష్, ఎం.కిషోర్, చింతాడ గణపతి తదితరులు పాల్గొన్నారు.

హోరెత్తిన ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న ప్రజలు



కాశీబుగ్గ: పలాస జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాలతో పార్టీ శ్రేణులు

వజ్రపుకొత్తూరు రూరల్/కాశీబుగ్గ: పలాస నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఎన్నికల ప్రచారాన్ని శనివారం ప్రారంభించారు. మంత్రి స్వగ్రామమైన వజ్రపుకొత్తూరు మండలం దేవునల్తాడ గ్రామంలో ప్రచారానికి భారీ జనసందోహం మధ్య ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఇందులో భాగంగా కాశీబుగ్గ నుంచి దేవునల్తాడ వరకు బైక్‌ర్యాలీ సాగింది. ప్రచారంలో మంత్రి సీదిరితోపాటు ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ ఉన్నారు. గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. కాశీబుగ్గ నుంచి దేవునల్తాడ వరకు సాగిన ర్యాలీలో అడుగడుగున వైఎస్సార్‌సీపీ నేతలకు మహిళలు, అభిమానులు స్వాగతం పలికారు. దేవునల్తాడలో మహిళలు గంగమ్మకు పూజలు చేస్తూ పూర్ణ కలశాలతో ఆహ్వానం పలికారు. పూల వర్షం కురిపిస్తు హారతులతో బ్రహ్మరథం పట్టారు. జగనన్న, అప్పలరాజు పాటలకు మహిళలు, యువకులు, పార్టీ నాయకులు నృత్యాలు చేస్తూ ప్రచారంలో జోష్ నింపారు. దేవునల్తాడతో పాటు సూర్యమణిపురం, పొల్లాడ, సైనూరు, కొత్తపేట తామాడపేట, కొమరాల్తాడ గ్రామాల్లో ప్రచారం సాగింది మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, పార్టీ సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావు దొర, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు మద్దిల హరినారాయణ, తమ్మినాన శాంతారావు, దున్న బాలరాజు, అట్టాడ గోపి, సీదిరి చిరంజీవి, వరదరాజులు ఉన్నారు.



వజ్రపుకొత్తూరు రూరల్: దేవునల్తాడలో అప్పలరాజు, తిలక్‌లకు బ్రహ్మరథం పడుతున్న మహిళలు



కాశీబుగ్గలో సతీమణి శ్రీదేవితో కలిసి అభివాదం చేస్తున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు